

# శాస్తి

జాగర్లమూడి సాంబశివరావు

కోపం వచ్చింది భ్రమరాంబగారికి.

అలాంటిలాంటి కోపం కాదు. కళ్ళు మెరుపులై, పళ్ళు ఉరుములై, తిట్లు పిడుగులై, ఇటలాంటి ఇంటిని కొంపగా మార్చేంత కోపం.

సమయానికి 'తన కోపమే తన శత్రువు' పద్యం జ్ఞాపకానికి రావడంతో ప్రళయం తప్పి కంది.

చిటికేసినంత తొందరపడేంత చీప్ కాదు భ్రమరాంబ ఈ మాటకొస్తే అసలు కోపమే రాకూడదు భ్రమరాంబగారికి.

కాని వచ్చింది. వచ్చినవెంటనే లాంఛనాలు ప్రారంభించవలసిన సందర్భం అయితే భ్రమరాంబగారికి బాధ లేకపోను.

కోపం తెక్కే సందర్భమా అది!

ఆదర్శగృహిణులు అతిథులుగా విచ్చేస్తున్న అరుదైన సందర్భం. భ్రమరాంబగారు లేడీస్ క్లబ్ ప్రెసిడెంటుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, క్లబ్బు మెంబర్లకు కృతజ్ఞతా సూచకంగా, బ్రహ్మాండమైన డిన్నర్ ఏర్పాటుచేసిన సందర్భం.

క్లబ్బులో ఆమెకంటే ఖరీదైన వాళ్ళెందరున్నా ఆమెదో ప్రత్యేకత! కలుపుగోరు మనిషి, కల్లలేని మనిషి.

ఈ కీర్తి కిరీటాలే ఆమెకు పదవిని తెచ్చిపెట్టేయి. ఇలాంటి మహిళారత్నకు కోపం తెప్పించిన మందభాగ్యులెవరో?

ఎవరో అయితే ఇంత కోపం రాకపోను.

ముద్దుగా 'మొద్దూ' అని పిలుచుకునే 'రత్తాలు' మూలంగా వచ్చింది కోపం.

ఉన్నపళాన దాన్ని ఈడ్చి తన్నాలన్నంత కోపం.

అటు డాక్టర్లూ, ఇటు శ్రీవారూ 'బి పి' పాఠంచెప్పి బోరు కొట్టించే ఫలానా పద్యం గుర్తు రాకపోతే, అంతపనీ...

చేస్తే ఏమైవుండేది?

అదేదో సినిమాలో చెప్పినట్టు తన ప్రెస్టేజి మునిసిపాలిటీ మురుగులో కలిసివుండేది.

భ్రమరాంబగారి పుట్టినిల్లూ, మెట్టినిల్లూ హైక్లాస్ కుటుంబాలే కాబట్టేన్నీ, ఆడదాని కోసం అంగానికి చేటన్నారు కాబట్టేన్నీ, ప్రెస్టేజి కాపాడుకోగలిగేరు.

ఇంతకీ రత్తాలు చేసింది తప్పేనా?

భ్రమరాంబగారి భాషలో— తప్పున్నర.

పేనుకు పెత్తనమిచ్చినట్టు, ఇరుగు పొరుగు అమ్మలక్కల్ని డిన్నరుకు ఆహ్వానించే పెద్దరికాన్ని రత్తాలు కిచ్చిందే అనుకుదాం.

ఇంతకాలం అమ్మగారి కనుసన్నల్లో పనిపాట్లు, గొప్పవారి అలవాట్లు నేర్చుకున్న మొద్దుకు ఆ మాత్రం ఇంగితం ఉండద్దూ!

(ఉంటే 'మొద్దు' ఎందుకవుతుందీ.?)

భ్రమరాంబగారిది పెద్ద మనసు కాబట్టే, దాని ఆటలు సాగుతున్నాయ్.

పనివాళ్ళని ముద్దు చెయ్యడంలో ఆమెకామే సాటి. అందుకే ఆమె నీడకు చేరినవాళ్ళు ఓ పట్టాన విడిచిపోరు

అదే ఆమె ఔదార్యం!

కాని ఏంలాభం?

వెలుగు వెంట చీకటిలా, మంచి వెనక చెడులా, భ్రమరాంబగారి ప్రక్కనే అనసూయ కాపురముంటోంది.

పాఠకులు క్షమించాలి.

భ్రమరాంబగారి యెడల అనుకోకుండా అపచారం జరిగిపోయింది.

'అనసూయ కాదది అసూయ' — అని భ్రమరాంబగారు అలనాడే సెలవిచ్చేరు.

ఆ సెలవును త్రోసిరాజనటం అపరాధం కాదామరి!

ఇదిగో సరిగ్గా ఇలాంటి తప్పే చేసింది రత్తాలు. తగుదునమ్మా అని, డిన్నరుకు అనసూయను ఆహ్వానిస్తుందా! ఇరుగు పొరుగును పిలిచిరమ్మంటే ఇంటి శత్రువుని పిలుస్తుందా! హవ్వవ్వవ్వవ్వ!

ఈ మొద్దు బుద్ధిలేక పిలిచిందే అనుకో!

ఆ సిగ్గులేన్ది టెంగురంగా అంటూ ముస్తాబు కావడమే!

అసలు అనసూయకు సిగ్గేదీ?

డా॥ పి.వి.కె. రావ్ B.A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టు ద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి,

ఫోన్ : 700 — 1010

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

అశోకా పెన్స్ & బాల్ పెన్నులు

REGD.No.143646

అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారు చేయబడుచున్నవి.

అశోకా పెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)

తప్పక చదవండి !

ఆంధ్రపాఠకలోకానికి సంక్రాంతి శుభాకాంక్షలతో మీ అభిమానసంస్థ "వాహినీ" సమర్పిస్తున్న నూతన ప్రచురణలు :

కుమారి ఆర్. సంధ్యాదేవి రచనలు:

1. హరిప్రియ (ఆంధ్రజ్యోతి సీరియల్)
2. మధుర సంగీతం
3. డాక్టర్ కృష్ణహాసన్
4. గులాబి సుందరి
5. ప్రణయ జ్యోతి


శ్రీ చివుకుల పురుషోత్తం రచనలు:

1. స్వయంవరం(ఆంధ్రపత్రికసీరియల్)
2. ఉద్యోగంకోసం
3. బంగారం ఎలా చెయ్యాలి ?

వివరములకు :

వాహినీ పబ్లిషింగ్ హౌస్,

ఏలూరురోడ్, విజయవాడ-2.
ఫోన్ : 73686.


## శాస్తి

ఉంటే దొంగసచ్చినోణ్ని పన్లో పెట్టుకుంటుందా !

వివడా సచ్చినోడు—ఏమా కథ ?

ఇటీవలి వరకూ వాడు భ్రమరాంబగారి పెంపుడు కొడుకే !

అంటే ! భ్రమరాంబగారు గొడ్రాలా ?

అపార్థం అంటే ఇదే! ఆమె నైజం తెలీని వాళ్లంతా ఇంతే! ఆమెకేం— ముత్యాల్లాంటి ముగ్గురు బిడ్డల తల్లి. తమ గారాబంలో చెడిపోతారన్న భయంతో, సిటీలో కాన్వెంటు చదువుకు పంపించేరు వాళ్ళాయన.

ఐతే... మరి !?

ఇదిగో యీ అనుమానమే ఆమె గొప్పతనానికి ఆనవాలు.

ఎలాగైనా మాతృ హృదయం కదా ! సదరు హృదయంలో స్టాకు చేయబడిన వాత్సల్యాన్ని పనివాళ్లకు పంచిపెడుతోంది మాతృమూర్తి.

'ఇది మా పనిపిల్ల, వీడు మా పనివాడు' అని చెప్పుకోదెప్పుడూ భ్రమరాంబ. అదే ఆమె గొప్పతనం.

కానీ ఏం లాభం?

భ్రమరాంబగారి గొప్పతనాన్ని అర్థం చేసుకోడానికి రత్తాలు కున్నట్టు తల్లియినాలేదు వాడికి. ఏ కుంతీకుమారి కనిపారేసిందో ! ఏ కణ్వుడు అనాథాశ్రమానికి చేర్చాడో!

మొత్తానికి బతికి బట్ట కట్టేడు. చదువు ఒంటబట్టక వంట నేర్చుకున్నాడు. పద్నాలుగేళ్ల వయసులో అదృష్టవశాత్తు భ్రమరాంబగారి ఆశ్రయం దొరికింది.

ఐనా... ఏం లాభం?

తల్లిపాలు తాగేడా— గోరు ముద్దలు తిన్నాడా— మాతృప్రేమ రుచి తెలియడానికి. అందుకే చెడిపోయేడు. అనసూయ వలలో పడిపోయేడు. పిచ్చికుక్క కాటుతిని, కుక్కగా అరిచే బిడ్డనుగాంచి తల్లి జాలి పడుతుందే గాని, లాలిపాడదు కదా !

భ్రమరాంబగారి పరిస్థితీ అంతే అయింది.

ఔనూ— అనసూయ మాత్రం ఏం చేసిందనీ ?

'భ్రమరాంబగారి అదృష్టం కొద్దీ దొరికేవు నాయనా' అని పొగిడిందంతే !

'మాకో మంచి నీలాంటివంటవాణ్ని చూసిపెట్టు బాబూ' అని అడిగిందంతే !

'భ్రమరాంబగారిచ్చేంత పెద్ద జీతం ఇవ్వలేనుగాని, తిండీ బట్టాయిచ్చి నెలకో వంద ఇచ్చుకుంటాన్రా బుజ్జీ' అని ప్రాధేయపడిందంతే !

అప్పుడు గుర్తొచ్చింది వాడికి తన జీతం మాట !

భ్రమరాంబగారిస్తానన్నది—నెల కరవై;

అప్పటికి జరిగిపోయిన — నెలలిరవై.

ఆ రోజే అమ్మగార్నడిగేడు 'జీతం ఇప్పించండమ్మా' అని.

**వనితలకు మనవి**

కొత్త రకం వంటలు

క్లుప్తంగా వ్రాసి పంపితే

త్వరగా పరిశీలించబడు —సం.

**దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!**



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు, హెర్నియా, దీర్ఘవ్యాధులకు బీస్తు ద్వారావరిబీజము(బుడ్డ), మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1, బ్రాడిపేట, గుంటూరు-2

బ్రాంచి : మార్వాడిగుడివద్ద, తెనాలి. ఫోన్ : 551.

**దేహపుష్టికి ఆరోగ్యానికి**

పండిత డి గోపాలాచార్యులవారి

**జీవామృతం**

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

1970 వరకు 28 నవలలు, 4 అనువాద గ్రంథాలు వ్రాసిన ప్రముఖ రచయిత

**రావి శ్రీమన్నారాయణ M.A**

10 సంవత్సరాల తరువాత రచించిన సాంఘిక నవల

**"యువర్షి"**

అసాధారణమైన ఇతివృత్తం...
అనుపమానమైన గెటప్...
అన్ని వివరాలు వున్న FREE BROCHURE కోసం వ్రాయండి.

PHONE: 445232

VARALAKSHMI PUBLICATIONS
11-2nd STREET,
Dr. B. N. REDDY ROAD,
MADRAS-600017.

## శాస్త్రి

ఇదిగో ఇక్కడ కూడ భ్రమరాంబగారి గొప్పతనాన్ని ఒప్పుకుతీరాలి మనం.

పనివాళ్ళకి నెలలపర్యంతం జీతం మాట గుర్తు రానంత గొప్పగా, ప్రేమగా ఆదరించే వాళ్ళెందరున్నారు సమాజంలో !

భూతద్దంపెట్టి వెతికినా భ్రమరాంబ గారొక్కరే కన్పిస్తారు. ఇది అనసూయ సైతం అంగీకరించిన సత్యం.

జీతం అడిగేడన్న మాటేగాని, సూటిగా అమ్మగారి ముఖంలోకి చూడలేకపోయేడు.


చూస్తే—ఏమై వుండేది ?

తెగనమ్మి, సాగినంత కాలం జల్సాచేసి, చివరకు పందుల కాపరిగా మారిన వైనం చెప్పి ముక్కు చీదేసింది.

తన డబ్బుతో వాడెన్ని సినిమాలు చూసేడో, ఎన్ని కోళ్ళు తిన్నాడో, ఎన్నిగుడ్లు మెక్కేడో, ఎంతలా బలిసేడో, తనే ఆశ్రయమివ్వకపోతే కాకా హోటళ్ళలో కప్పులు కడుగుతూ, రోగిష్టిగా ఏ దిక్కుమాలిన చావు చచ్చేవాడో— కళ్ళకు కట్టినట్లు వర్ణించి చెప్పి కర్చీఫ్ కళ్ళకద్దుకుంది.

విధివైపరీత్యం కాకపోతే అసూర్యం పశ్య లాంటి భ్రమరాంబగారి కళ్ళు చెమ్మగిల్లటమేమిటి! ఆమెకేం తక్కువని?

నువ్వేసే ముగ్గు బాగుంటుందో నే వేసే ముగ్గు బాగుంటుందో పోటీ పెట్టుకుందామా??



ఏమో ! ఎలా చెప్పగలం.

ఆ మాతృమూర్తి కళ్ళలో కదలాడే భావాలను చదవడం వాడి తరమా !

ఆమెకు తెలుసు వాడి మనసును అసూయ కాటేసిందనీ; ఆ విషం వాడి తలకెక్కిందనీ.

అనసూయకొట్టిన దెబ్బ సామాన్యమైంది కాదు.

నమ్మకస్తులైన పని మనుషులు దొరుకుతున్న కాలమా యిది ! పైగా వంటవాడు ! ఎంత మంచివాడు ! జీతం తీసుకుని వాడు వెళ్ళిపోతే ? వాడు లేని వంటయింటిని వూహించుకున్న భ్రమరాంబగారికానాడే 'బి.పి' స్టార్టయింది.

ఎలాగో ఆవేశాన్ని దిగమింగి వాడికో నీతి కథ చెప్పింది.

ఆ కథ పేరు 'దారి తప్పిన కుమారుడు'. దుర్వ్యసనాలకు లోనైన కుమారుడు, తండ్రి నెదిరించి, తన వాటా ఆస్తిని

వ్యాపారంలో భర్త అయస్కాంతం. నష్టమనే పదం ఆయన డిక్షనరీలో లేదు. ఆర్థిక శాఖలో అజేయుడైనా, హోమ్ శాఖలో భార్యా విధేయుడు. ముత్యాల్లాంటి బిడ్డలు. చుట్టూ ఎత్తయిన ప్రహరీతో కోటలాంటి సొంత భవనం. సొంత వూళ్ళో బంగారం పండే పొలాలు. బ్యాంకులో గుర్తు లేనంత బ్యాలెన్సు. పట్టు చీరలు, పసిడి నగలు సరేసరి.

ఇంత సంపదవున్నా, మిడిసిపడే రకంకాదు భ్రమరాంబ. తనకోసం కొన్న కొత్త కారును నిమిషాలమీద అమ్మించిన నిరాడంబరి భ్రమరాంబ. క్లబ్బుకెళ్ళినా రిక్షాలోనే.

బిజినెస్‌మీద వూళ్ళు వూళ్ళు తిరుగుతూ వుంటాడు భర్త. నెలకు నాలుగు రోజులు ఇంట్లో వుంటే గొప్ప. వారానికోసారి నగలన్నీ బయటికి తీసి, రత్తాలుకు అలంకరించి

(43 వ పేజీ చూడండి)

# ఫాలాక్షుని డైరీ

## అతి తెలివి !

మొహరం పండుగ నాడు సికిందరాబాదులో-వో ఆరుగురు విద్యార్థులు అంధులుగా నటిస్తూ, ఎంచక్కా ఆడవారున్న గుంపులో దూరి వాళ్ళను ంటూ పూసుకుంటూ తిరుగుతూ, అంతతో సంతృప్తి పడక, నెమ్మదిగా అసభ్యకరమైన అర్థాలొచ్చే పాటలు పాడనారంభించారట. దాంతో ఆడంగులకు అనుమానమొచ్చి పోలీసులకు తెలియజేస్తే వారొచ్చి ఆ ఆరుగుర్ని అరెస్టు చేశారట.

## నేరస్థులకు అండ ?

రాజకీయ వేత్తల అనుగ్రహాలు, అండదండలు వున్నంత కాలమూ నేరస్తులను పట్టుకోడం తేలిక కాదని, యీ నాటి నేరస్థులకు రాజకీయవేత్తల అండదండలు పుష్కలంగా వుంటున్నాయనీ, అందుకే నేరాలను తగ్గించడమయినా కుదరడం లేదని బీహార్ సూపరింటెండెంట్ ఆప్ పోలీస్ అన్నారట. ఇట్స్ ట్రూ!

## పాముల దొంగ !

మద్రాసు గిండిపార్కులో పాముల విభాగం ఉన్నది. ఇందులో అపురూపమైన సర్పాలు ఉన్నాయి. ఈ విభాగం వాచ్‌మన్ సోల్‌మన్ ఇంటిని అను మానంమీద వన్యమృగ అధికారులు సోదా చేస్తే యింట్లో ఏమీ దొరకలేదుట. అనుమానం వ్యర్థమయిందేమిటా అని పెరట్లోకివెళ్లిచూస్తే అక్కడ రెండు తొట్టెలున్నాయుట. వాటి మూతలు తీసి చూస్తే లోపల కులకులమని కొన్ని వందల పాములున్నాయుట. ఏడడుగులు, అయిదడుగులలోతున్న యీ తొట్టెలలో మొత్తం రెండు వందల అనేక రకాల పాములను సోల్‌మన్ దాచాడట. ఈ పాములను విదేశీయులకు అమ్మజూపుతున్నాడటాతను.

## హీరో అయిన హెయిర్ డ్రస్సర్ !

బెంగాలీ విఖ్యాత నటుడు ఉత్తమ్ కుమార్ చనిపోయే నాటికి చాలా సినిమాలు ఆయన సగం సగం నటించినవి వున్నాయట. ఈ సినిమాలనేం చేయాలో తోచక, మళ్లీ చేయడానికి ఆర్థికసోమత లేక అవస్థ పడే వారికో ఆశాకిరణం కనబడిందట. బొంబాయి తాజమహల్ హొటలులో హెయిర్ డ్రస్సరు గా వున్న 38 ఏళ్ల హకీమ్ కిర్మానీ అనే అతను దాదాపు ఉత్తమ్‌కుమార్‌లానే వుంటాడని అనుమానించి, నిర్ధారణ చేసుకోడానికి ఉత్తమ్‌కు మేకప్ చేసిన ఆయనకు చూపించితే ఆయనా ఒప్పుకున్నారట. ఆనక ఆ హెయిర్ డ్రస్సర్‌కు మేకప్ చేసి పోటోలు తీసి తృప్తిపడ్డారట. అతను తన మొదటి సినిమాలో షర్మిలా టాగూరు కథా నాయకిట. రెండో సినిమా దేష్ ప్రేమిలో అతను అమితాబ్‌బచ్చన్‌తోను, శత్రుఘ్నసిన్హాతోనూ నటిస్తున్నాడట. అయినా నేను నా కత్తెరను, నా వృత్తినీ వదిలేది లేదు అన్నాడట తను.

## జపాన్ పై చేయి !

గడియారమంటేనే స్విట్జర్లాండ్ అని అను కొనే రోజులు పోయాయట. స్విస్ వాచీలకి ఇపుడు గిరాకీ తగ్గి, జపాన్ వాచీలకు పెరుగుతోందట. వాచీలు కొనుక్కొనేవారు స్విస్ వాచి అని గాక జపాన్ వాచి అని అడుగుతున్నారట— మరి హెచ్చుప్పిటియో !!

## ఆరుగుర్ని చేసిన హనీమూన్ !

కాలిఫోర్నియాలో సేక్రామెంటోకు చెందిన జార్జి సెకర్నీ అనే ఆయన 1966లో వివాహం చేసుకున్నాడట. పెళ్లినాడు ప్రపంచ దేశాలన్నీ హనీమూన్ ట్రిప్పులో చూదాం అని ఆతన తన భార్యకు మాట ఇచ్చాడట. తత్ఫలితంగా ఆరేళ్లకాలం పన్నెండు వేల మైళ్ల [ మైళ్లకెన్ని రూపాయలు ? ] ఖర్చుతో తన మాట నెరవేర్చుకొన్నాడట. ఈ ఆరేళ్ల హనీమూన్ ట్రిప్పులో వారికి రష్యాలో కవలపిల్లలు కలిగారట. చైనాలో ఒక పిల్లాడు పుట్టాడట. బ్రెజిలులో వో అమ్మాయి పుట్టిందిట. ఇద్దరుగా స్వదేశం వదిలిన వీరు ఆరుగురుగా ఆరేళ్ల తరువాత స్వదేశం చేరారట.

## సైకిల్‌పై ప్రపంచ పర్యటన !

భారతదేశానికి చెందిన జి. కృష్ణ అనే అతను సైకిలుమీద ప్రపంచ పర్యటన ప్రారంభించి ఇంగ్లండ్ అంతా తిరిగి, ఫ్రాన్స్, బెల్జియం, హాలెండ్ పశ్చిమజర్మనీ, డెన్మార్కు, స్వీడన్, ఫిన్లండ్ దేశాలన్నీ దర్శించి ఏడు వేల కిలో మీటర్లు ప్రయాణించేసిబెర్లిన్ చేరుకున్నాడట. ఇతనికి పద్దెనిమిది సంవత్సరాలేనట— ఇప్పుడెన్నేళ్లో !!

## ఇంగ్లండు కోర్టులో భారత న్యాయవాది !

ఇంగ్లండు న్యాయస్థానంలో బ్రిటిష్‌రాణి స్వయాన మోటాసింగ్ అనే భారతీయుణ్ణి న్యాయవాదిగా నియోగించిందట ఇంగ్లండ్ న్యాయ స్థాన సంప్రదాయం ప్రకారం విగ్గు పెట్టుకోకుండా తనకులసాంప్రదాయంప్రకారం తలపాగాతో మోటాసింగ్ న్యాయస్థానంలో ప్రవేశించారట.

---

రహస్యంగా ఆనందించడం ఆమె హాబీ. ఇంట్లో పనివాళ్లతోనే ఆమె కాలక్షేపం. ఇలాంటి ఉత్తమ ఇల్లాలి ఉసురు పోసుకుంటున్న అనసూయ నేం చేస్తే పాపం ?

పోనీలెమ్మనుకోడాని కిదేమైనా చిన్న విషయమా?

కన్నబిడ్డకంటె మిన్నగా పెంచింది వాణ్ణి ! కలనైన జీతగాడిగా తలచిందా వాణ్ణి !

కాదూ కూడదనుకుంటే, యీ బోడిగాడి స్థానంలో కో — అంటే కోటిమంది. ఈ దేశంలో కూటికిలేని వాళ్లెంతమంది !

కాని ఆమె ఆంతర్యం వేరు. వాడి జీతం డబ్బును వడ్డీల కుంపట్లో పొదిగి, పెద్ద మొత్తంచేసి, తన చేతులమీదుగా ఒకింటివాణ్ణి చెయ్యాలన్నదే ఆమె తపన.

'తపనకాదు; తపస్సు. పెళ్లి పేరుతో

## శాస్త్రి

(18వ పేజీ తరువాయి)

మరో నాలుగేళ్లు లాగిస్తుంది. ఆ పైన ఏ బిచ్చగత్తెనో తెచ్చి వాడికి ముడేస్తుంది. వీణ్ణి వంటకీ, దాన్ని అంట్లకీ శాశ్వతంగా బిగిస్తుంది. తెలివంటే భ్రమరాంబ గారిదే' అంటూ చాటుమాటుగా ఆక్షేపించినవాళ్ళు లేకపోలేదు.

వాళ్లంతా అసూయ కాటుతిన్న వాళ్లేనని భ్రమరాంబగారి అభిప్రాయం.

ఇలాంటి చవకబారు నిందలకు చలించే రకంకాదు భ్రమరాంబ.

కానీ, వాడు చలించాడే !

అప్పుడప్పుడు ఆర్థిక వ్యవహారాలలో కూడ భర్తకు చక్కని సలహాలిచ్చే భ్రమరాంబగారు అఫ్టరాల్ వంటవాడి సమస్యను పరిష్కరించుకోలేకపోతే 'మహిళారత్న' బిరుదును పరిత్యజించక తప్పదు.

అంచేత... ...

'అసలు నీకు డబ్బెందుకురా చిన్నా ?' — అన్నది ఆప్యాయంగా.

'చిన్న టీ స్టాలు పెట్టుకుందామనీ' — సిగ్గుపడుతూ చెప్పేడు. అప్పుడనుకుంది భ్రమరాంబ — అసూయ, వాడి ఆయువు పట్టునే కాటేసిందని. వెంటనే ప్రథమ చికిత్సకు ఉపక్రమించి—

'అయ్యగారొచ్చేదాక ఆగలేకపోతే, నీకు డబ్బే ప్రధానమైతే, ఇదిగో దీన్ని తీసికెళ్లి అంగట్లో అమ్ముకోరా' అంటూ విసురుగా మెడలోంచి హారంతీసి, వాడిచేతిలో పెట్టింది.

కొన్ని క్షణాలపాటు విభ్రాంతుడై హారాన్ని




శాస్త్రి

అమ్మగారి పాదాలనుందు వదలి, వంటగదిలోకి వెళ్లిపోయేడు.

ఆ గ్లాని వాడికి అన్నం తినాలనిపించ లేదు. అమ్మగారు హెచ్చరించనూ లేదు. మనసంతా అల్లకల్లోలమై వుంది. చెమ్మగిల్లిన అమ్మగారి కళ్ళే, వాడి కళ్లకు కనిపిస్తున్నాయి. నేరం చేసిన వాడిలా క్రుంగిపోయి, గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

* * *

కళ్ళు తెరిచేడు. ఇంజక్షన్ ఇచ్చిన నర్సు వెళ్లిపోతూ 'గంటకోసారి మందివ్వండి. మీ అబ్బాయికేం ఫర్వాలేదు' అంటోంది. తనకు సేవచేస్తున్న తల్లెవరా— అని, తల తిప్పి చూసేడు. సాక్షాత్తూ అమ్మగారు.

గుండె చెరువయ్యేలా ఏడ్చాడు.

'ఆసుపత్రిలో ఏడవకూడదు చిన్నా...' అంటూ తల నిమిరింది.

వెధవ టీస్టాలు కోసం దేవత లాంటి అమ్మగారికి దూరంగా వెళ్లాలనుకోవడం ఎంత పాపమో తెలిసొచ్చింది వాడికి.

ఇంతలో మళ్ళీ నర్సొచ్చింది. మరో ఇంజక్షన్ ఇవ్వడానికి సిద్ధమైంది. సూది మందంటే వాడికి చచ్చేంత భయం. సూది గుచ్చుకుంది.

* * *

ఉలిక్కిపడి లేచాడు. కలలోని దృశ్యాన్ని కళ్లలో నెమరేసుకున్నాడు.

నిజంగానే తనకేదైనా ప్రమాదం జరిగితే? ఆస్పత్రిలో చేరవలసినంత జబ్బు చేస్తే?

పక్కింటి అనసూయ సేవచేస్తుందా! టీస్టాలు మందులు కొనిపెడుతుందా! అమ్మగారి నీడలోనే నిలకడగా ఉండడం మేలు.

ఈ నిర్ణయానికి వచ్చాక హాయిగా నిద్ర పట్టింది వాడికి.

* * *

కాస్త ఆలస్యంగా నిద్ర లేచిన వాడికి ఆదరంగా సంచిని అందించి కూరగాయల మార్కెట్టుకు పంపింది భ్రమరాంబ. వెంటనే ఎవరికో ఫోన్ చేసింది.

ఈలవేస్తూ మార్కెట్లోకి అడుగు వేయబోతున్న వాణ్ణి, రెండు పోలీసు సైకిళ్ళు అడ్డగించి, స్టేషనుకు లాక్కెళ్లేయి.

వాడి సంచిలో ఎస్. ఐ. గారికి బంగారు గొలుసు దొరికింది.

అప్పట్నుంచి భ్రమరాంబగారి భాషలో వాడి పేరు దొంగ సచ్చినోడు.

ఇదిగో యీ ఘట్టంలోకూడ భ్రమరాంబ గారు తమ గొప్పతనాన్ని చాటుకున్నారు. ఎంత దొంగ సచ్చినోడైనా తన బిడ్డలా పెరిగేడు కాబట్టీన్నీ, వాడి మీద వాత్సల్యం పూర్తిగా ఖర్చైపోలేదు కాబట్టీన్నీ, కేసును ఉపసంహరించుకున్నట్టు లోకానికి చాటింది.

ఇది విన్న క్లబ్బు మెంబర్లు ఆమె జాలి గుండెను, మాతృహృదయాన్ని వేనోళ్ల శ్లాఘించారు. మరికొందరేమో సత్తెకాలం మనిషన్నారు.

అనసూయ మాత్రం అదోలా నవ్వేసింది.

నవ్వితే నవ్వింది–దొంగ సచ్చినోణ్ని చేరదీస్తుందా!


తీసే తీసింది–వాడి ద్వారా రత్తాలు మీద వలేస్తుందా!

* * *

రత్తాల్ని ఆరేళ్ల వయసులోనే భ్రమరాంబ గారు దత్తత చేసుకున్నారు.

కేవలం ఒక్క వాగ్దానంతో ఒక నిండు ప్రాణాన్ని రక్షించిన ఘనత ఆమెకే చెందింది.

'సుబ్బులూ! దాని భవిష్యత్తు గురించి నువ్వు బెంగెట్టుకోక. అది నీ కూతురు కాదిక



# వంశీ ఆర్ట్ థియేటర్స్

ఫోన్ : 61001/63213

న్యూ నల్లకుంట, హైదరాబాదు–500044.

కృష్ణశాస్త్రి-ఘంటసాలల సంస్మరణ సందర్భంగా పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు జరుగుతాయి. గాయకులు ఘంటసాల పాట, గాయనీమణులు కృష్ణశాస్త్రి పాట పాడవలసి ఉంటుంది. ప్రవేశరుసుము రూ. 10/- చివరి తేదీ జనవరి 31.


"నాకు నచ్చిన ఘంటసాలపాట, నేను మెచ్చిన కృష్ణశాస్త్రి పాట"

—నే శీర్షికలపైనాద వ్యాసరచనపోటీకూడా వుంటుంది. పూర్తి వివరాలకు 35 పైసల స్టాంపు పంపండి.



నూతన సంవత్సర ప్రత్యేక కానుక

రు. 18 లకు 4 బ్యాండ్ల ట్రాన్సిస్టర్ రేడియో పొందండి



రు. 310 విలువగల ఆధునిక జపాన్ మాడల్ ఏ.సి. కం—బ్యాటరీ మాసెల్ స్పైన్ జెనీవా 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రేడియో రు. 170 లకు లభిస్తుంది. అంతేకాక ఉచితంగా స్టీరియో—హై—ఫై-రికార్డింగ్ లీడ్ తో కేవలం రు. 18 లకే పొందగలరు. అన్నింటికంటే మొట్టమొదట అందుకోబడ్డ ఆర్డరునకు ఫోటోగ్రాఫిక్ కెమేరా ఇవ్వబడుతుంది. ఇంగ్లీషు లేక హిందీలో మీ ఆర్డరును పంపి నిజాన్ని పరీక్షించండి.

GENEVA ELECTRONICS (D—40)

130, New Payal pur, Delhi-110051.



శైలేక

బనియన్లు-డ్రాయర్లు



డీలర్సు: M/s ఫాబ్రిక్స్ ఇండియా, ప్రకాశంచౌక్, గుంటూరు–2.
M/s శ్రీ శోభనాచల బనియన్‌షాపు, విజయవాడ.
M/s వాసవి డ్రెస్సెస్, అరండల్‌పేట, గుంటూరు–2.



శ్రీకవితా వారి నూతన ప్రచురణలు

-ఆంధ్రుల అభిమాన రచయిత్రులు

డా. కె.వి. కృష్ణకుమారి, శ్రీమతి విమలారామం అపూర్వరచనలు

మంచుపూలు - డా. కె.వి. కృష్ణకుమారి......12-50
(ఒకేసారి మూడుభాషల్లో వెలువడుతూ పాఠకుల నుర్రూతలూగిస్తున్న ఏకైక నవల)

కలకాలం నిలిచేది - శ్రీమతి విమలారామం..10-50
(కుహనసంస్కారానికి వాస్తవమైన సంస్కారానికి జరుగుతున్న అంతస్సంఘర్షణలో ఈనవల శ్రీమతి విమలారామం అపూర్వసృష్టి.)

డాక్టర్ తులసీకృష్ణ - సింహప్రసాద్........9-00
(జనసుధ పత్రికలో సీరియల్ అయిన మేటినవల)

మీకు కావలిసిన పుస్తకాల ధర M.O. పంపండి పోస్టేజి ఉచితం

శ్రీకవితా పబ్లికేషన్స్, మ్యూజియం రోడ్డు, విజయవాడ-2.


శాస్తి

నా కూతురు. తగిన మొగుణ్ణి తెచ్చి కట్టేది దాన్ని చేసే పూచీ నాది' అని, అదేళ్లనాడు అమ్మగారిచ్చిన మాటే, రత్తాలు తల్లికి టానికైంది

తల్లినీ, బిడ్డనీ గాలికి వదిలేసి, ఎవత్తెనో లేవదీసుకుపోయిన మొగుణ్ణి తల్చుకుంటూ చిక్కి శల్యమైన సుబ్బుల్ని ఆ విధంగా కాపాడింది భ్రమరాంబ

కూతుర్ని మూడ్నాళ్ల కొచ్చినప్పుడల్లా సుబ్బులుకు అమ్మగారి పాత చీరలూ, జాకెట్లూ కానుకలుగా లభించేవి

చిన్నవయసులోనే రత్తాలు పనిమంతురాలైందీ అంటే, అదంతా భ్రమరాంబగారి చలవే. అమ్మగారి కాళ్ళు పట్టటం, అయ్యగారి బూట్లు తుడవటం, అంట్లు తోమటంతో అరితేరింది రత్తాలు.

ఐతే- ఏం లాభం?

దొంగవచ్చినోడి సహవాస దోషం రత్తాలుకు సోకిందన్న నమ్మకంతో వదిలేసుకుంది భ్రమరాంబ. ఆ నమ్మకానికి బలమైన కారణం లేకపోలేదు.

దొంగవచ్చినోడి కథ ముగింపును చెప్పగా విన్న సుబ్బులు మళ్ళీ జబ్బున పడింది.

అలనాటి పాత వాగ్దానంతోనే సుబ్బి జబ్బుకు చికిత్స చేయబోయింది భ్రమరాంబ.

డాక్టరు హస్తవాసిమీద రోగికి విశ్వాసం లేకపోతే, ఎంత గొప్ప చికిత్సయినా ఫెయిల్ కాక తప్పదు కదా!

అంచేత .. ఏదో పదో చేతిలో పెట్టి ధర్మాసుపత్రికి దారి చెప్పింది.

ధర్మాసుపత్రికీ, వేటబీరకాయకీ, భ్రమరాంబగారి హృదయానికీ తేడా ఏముందిగనక?

కనక—సుబ్బిజబ్బు సదా మామూలే!

తన కూతుర్ని వెంట పంపితే, కొంతకాలం సేవ చేయించుకుని కోలుకుంటానంది సుబ్బులు.

కొన్ని సమయాల్లో కోపం వచ్చినా, తేలిగ్గా నవ్వగలగడం భ్రమరాంబగారి స్వభావం. అంచేత అదోలా నవ్వి— 'పాపం...పసిదానిని, దాన్ని వెగిలేవుగాని, ఎలాగో తంటాలుపడు' అన్నది.

సుబ్బులు మొండికేసింది.

ఆ మొండి జబ్బు సుబ్బికెలా అబ్బిందో భ్రమరాంబ గారికి కుణ్ణంగా తెలుసు.

సుబ్బులూ వాళ్ళది అసూయగారి అమ్మగారి వూరేననీ, దొంగసచ్చినోడి కథను సుబ్బులుకు చెప్పి రెచ్చగొట్టింది అదేననీ తెలిసినా— ఏమీ ఎరుగనట్టే నటించడంలో ఏదో కిటుకుంది

'సరేనే సుబ్బీ! అలాగే రత్తాల్ని తీసికెళ్ళు కానీ ఇవాళకాదు వచ్చే శుక్రవారం మనింట్లో డిన్నరు. తప్పక నువ్వూ రావాలి. దానికిన్నాళ్ళిందేదో ఇచ్చి పంపుతాను'— అన్నది భ్రమరాంబ.

అదిగో ఆ రోజు రానే వచ్చింది.

* * *

ఆర్డరిచ్చిన ఫైవ్‌స్టార్ హోటల్నుంచి పదార్థాలతో వ్యాన్ వచ్చేసింది. అతిథులు ఒక్కొక్కరే దిగుతున్నారు. కార్లు, స్కూటర్లు, రిక్షాలు ఒకటే సందడి భ్రమరాంబ అతిథులకు స్వాగతం పలుకుతూనే రత్తాల్ని ముస్తాబు చేస్తోంది. ఆ ప్రేమాభిమానాలను చూస్తుంటే సుబ్బులుకు మతిపోతోంది.

ఆహ్వానాలందిన ఇరుగు పొరుగు నుండి ఒక్క పురుగూ రాలేదు. వాళ్ళందరూ మధ్య తరగతి వాళ్ళు. బఫే గురించి భర్తలు చెపుతుంటేనే భయపడేవాళ్ళు. బొచ్చెలు పట్టుకుని క్యూలో నిలబడి కూడు తెచ్చుకు తినాలంటే సిగ్గెయ్యదూ ? అనేవాళ్ళు.

ఈ విషయంలో అనసూయకు మినహాయింపు ఇవ్వక తప్పదు. ఎక్కడికక్కడ విడ్డూరాలు విచిత్రాలు తొంగిచూస్తున్నాయమె

అనసూయతో కరచాలనం చేసి మరీ స్వాగతం పలికింది భ్రమరాంబ

'ఒసే మొద్దూ! అంటివి మేడమీదికి తీసికెళ్ళు' అని, రత్తాల్ని పురమాయించి, సుబ్బుల్ని హాల్లోకి తీసికెళ్ళింది.

* * *

బఫేకిముందు పలువురు భ్రమరాంబను అభినందిస్తూ ప్రసంగించారు.

భ్రమరాంబగారు కృతజ్ఞతాంజలి ఘటిస్తూ— తమ గొప్పతనాన్ని మరోసారి చాటుకున్నారు.

'ఈ అభినందన సభను వీడ్కోలు సభగా మార్చడానికి మీ అనుమతిని కోరుతున్నాను. నా బిడ్డలాంటి రత్తాలు ఈరాత్రికే తన తల్లితో వూరెళ్ళిపోతోంది' అని ప్రకటించి భారమైన హృదయంతో కుర్చీలో కూలబడి రత్తాల్ని దగ్గరకు తీసుకుంది.

గాజుల చేతులు చప్పట్లు కొట్టాయి. కొన్ని నోళ్ళు భ్రమరాంబగారి మాతృ హృదయానికి జేజేలు చెప్పాయి.

వంటవాడి మీద 'దొంగ' ముద్ర వేసి, జీతం ఎగ్గొట్టిన మహాతల్లి, పసిపిల్లకు వీడ్కోలు పలకటంతో అనసూయ ఆలోచనలో పడింది.

అభాగ్యులను ఆశల పంజరంలో బంధించి, వారిచేత వెట్టిచాకిరి చేయించి, ప్రతిఫలం ముట్టచెప్పకపోగా, అవమానించి పంపటంలో ఆమె పొందుతున్న పైశాచికానందం క్షమార్హం కాదు.

కుట్ర, కుయుక్తి, పరస్పరం తీవమైన భ్రమరాంబగా రూపు దాల్చాయనిపిస్తోంది అనసూయకు.

రత్తాలుకు జరుగనున్న కీడేమిటో బోధపడక పరిపరి విధాల శంకిస్తోంది.


ఇన్‌స్పెక్టర్ ఫోన్లో మాట్లాడేరు భ్రమరాంబగారితో. ఆయన అనుమానం తీరింది గాని, ఆందోళన పెరిగింది. హడావుడిగా బయల్దేరుతూ— తల్లీ బిడ్డల్ని అక్కడే ఉంచవలసిందని కానిస్టేబుల్‌తో చెప్పి, స్కూటర్ స్టార్టు చేశాడు.

* * *

అతిథులుఒక్కొక్కరే బయల్దేరుతున్నారు. గుమ్మం దగ్గర చేతులు జోడించి వీడ్కోలు పలుకుతోంది భ్రమరాంబ.

పోలీసు జీపు రయ్యిన వచ్చింది. 'రండి రండి ఇన్‌స్పెక్టర్‌గారూ! దొంగలుదొరికేరా? అంది అనసూయనేసి క్రీగంట చూస్తూ భ్రమరాంబ.

ఇన్‌స్పెక్టర్ ఏదో కాగితాన్ని ఆమె కందించారు.




బఫే ప్రారంభం కాగానే రత్తాల్ని వెంట తీసుకుని మేడదిగి వెళ్ళిన భ్రమరాంబ, పది నిమిషాల తర్వాత పైకి వచ్చింది.

సుబ్బులు, రత్తాలు— అమ్మగారి ఆశీస్సులతో క్షేమంగా రిక్షాలో ప్రయాణించి రైల్వే స్టేషన్ చేరుకున్న కొద్ది నిమిషాలకే పోలీసులు వాళ్ళని చుట్టు ముట్టేరు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్. ఐ. సమక్షంలో వాళ ట్రంకు పెట్టెను సోదా చేయగా, పాత బట్టల మడతల్లో వెయ్యి రూపాయల నిధి దొరికింది.

తన బిడ్డ చేసిన ఐదేళ్ళ చాకిరికి గాను భ్రమరాంబగారిచ్చిన పైకం— అని చెప్పింది సుబ్బులు.

నిశ్చేష్టురాలైందామె. మరో జీపులో డి. ఎస్. పి. గారు వచ్చేశారు. వెంటనే పోలీసులు కోటలో ప్రవేశించి గాలింపు ప్రారంభించారు. మర్యాదగా తాళం చెవుల గుత్తిని ఇన్‌స్పెక్టర్‌కి అందించింది భ్రమరాంబ.

ఇంటి బయట చేరిన అమ్మలక్కలు గుసగుసలు పోతున్నారు అనసూయ పోలీసుసోదా గురించి కామెంటరీ ఇస్తోంది.

"పాపం ఆయన దొంగనచ్చినోడు. దొంగ నోట్ల వ్యాపారం చేస్తుంటాడు పాపం! భ్రమరాంబగారు అమాయకురాలు కదా! రత్తాలుకు జీతం కింద దొంగనోట్లనిచ్చి, మంచినోట్లన్న భ్రమతో సుబ్బులుపై దొంగతనం ఆరోపించి, అభాసుపాల్జేసింది" ●